ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

జిల్లా వార్తలు

5★★★


సోమవారం 25 మార్చి 2024

వంతెన నిర్మాణం ఎప్పుడో?

- అక్కపల్లివాసుల ఇబ్బందులు

8

సమస్యలు పరిష్కరించాలని ఆసాముల ధర్నా



రంగుల కేళి



- కలర్‌ఫుల్ వేడుకకు సిద్ధం
- డీజేల మధ్య సంబరాలు
- కామదహనం, ఆలయాల్లో పూజలు
- నేడు హోలీ

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

రంగుల పండుగ హోలీకి వేళైంది. చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకునే కలర్‌ఫుల్ వేడుక. ఆత్మీయు లందరూ ఒక్కచోట చేరి సందడి చేసే సంబరం. సోమవారం హోలీ పండుగను జరుపుకనేందుకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. హోలీ పూర్ణిమ నేపథ్యంలో ఆదివారం రాత్రి జిల్లా కేంద్రం తోపాటు వివిధ మండలాలు గ్రామాల్లో కామదాహనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఒకప్పుడు ప్రకృతిలో దొరికే గోగుపూల నుంచి మొదలు కొని రకరకాల పూలతో సహజ సిద్ధంగా రంగులు తయారు చేసుకుని హోలీ ఆడుకునే వారు. ఇప్పుడు ప్రమాదరకరమైన రసాయన రంగులతో ఆడుకోవడం కొంత ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈసారి ప్రకృతి సిద్ధమైన రంగులతోనే ఆడుకోవాలని కోరుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ పండుగైనా సంప్రదాయ, ఆచార వ్యవహారంగా జరుపుకుంటారు. రకరకాల రంగులు చల్లుకొని ఉల్లాసంగా గడుపుతారు. కలర్‌ఫుల్ రంగులతో మార్కెట్ కూడా కళకళలాడుతోంది. ఫెస్టివల్ ఆఫ్ కలర్స్‌గా జరుపుకోవడానికి జిల్లా కేంద్రంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పండగ సందడి కనిపించనుంది. డీజేల మోతలో యువతీయువకులు సంబరాలు జరుపుకోనున్నారు. పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు వసంత కాలంలో ఈ పండుగను జరుపుకుంటారు. అందుకే వసంతోత్సవంగా కూడా చెప్పుకుంటారు.

ప్రకృతి రంగులు మేలు

హోలీ అనగానే రంగుల మేళవింపు గుర్తుకొస్తుంది. గతంలో సహజ రంగులతో హోలీ ఆడేవారు. వాటితో ఎలాంటి ప్రమాదమూ ఉండదు. ప్రకృతిలో లభించే వెజిటెబుల్స్, ఆకులు, పూలతో తయారుచేసిన రంగులతో చర్మ రంగు నిగారించడమే కాకుండా రుతువులు మారడంతో వచ్చే దుష్ప్రభావాన్ని నివారిస్తుంది. ఎలాంటి ప్రభావం చూపని పువ్వుల సువాసనలు, కూరగాయల తియ్యదనాన్ని అస్వాదిస్తూ హోలీని ఆడుకోవడం మంచిది.

రంగుల్లో ఎన్నో భావాలు

రంగులతో ఎన్నో భావాలు వ్యక్తం అవుతాయని చెబుతారు. వయిలెట్ రంగు మనస్సుకు ఆనందాన్ని కలిగిస్తుందని వ్యక్తుల్లో సానుకూల ధృక్పథాన్ని పెంపొం దిస్తుంది. నీలం రంగు వ్యక్తి మనస్సులో విజ్ఞానాన్ని ప్రేరేపిస్తుందని మనస్సుకు ఆహ్లాదాన్ని పంచుతుంది. ఆకుపచ్చ రంగు మనస్సులో వ్యక్తిపై, వస్తువులపై ఆసక్తి కలిగించడం ప్రేమభావన పెంపొందించడం, పసుపు రంగు మానసిక ఉత్సాహాన్ని, కాశయం రంగు కల్మశాన్ని తొలగించే గుణం ఉంటుందని భావిస్తారు. ఎరుపు రంగు శక్తికి ప్రతీకగా వెనుకడుగు వేయని తత్వాన్ని పెంచుతుంది. ఈ రంగుల పండుగ స్నేహంతో జీవితాన్ని ఆనంద మయం చేస్తుందని భావిస్తారు. రంగులు చల్లుకునే సమయంలో కంటిలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. రోడ్లపై అనైతికంగా బలవంతంగా రంగులు రుద్దడం మంచిది కాదు. పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఒంటిపై ఎక్కువ సేపు రంగులను ఉండకుండా చూసుకోవడం మంచింది.

రసాయ రంగులతో ప్రమాదం

మారుతున్న కాలంలో మార్కెట్‌లోకి రసాయన రంగులు చేరడంతో పలు వ్యాధులకు కూడా గురయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. రంగుల్లో లోహలు, అమ్లాలు, ఆల్కలైట్, గాజుపోడి, నలుపు రంగులో ఆక్సైడ్, ఆకుపచ్చ రంగులో కాపార్ సల్ఫేట్, ఎరుపు రంగులో మెర్క్యూరీ సల్ఫేట్, వీటితోపాటు, చాక్‌పౌడర్, సిల్కాన్ వంటివి ఉంటాయి. ఇవి చల్లడంతో చర్మ వ్యాధులు, కన్నుల్లో పడితే కన్నులు ఎర్రబారడం, గరగర, మంటలు వస్తాయి. చూపు తగ్గిపోతుంది. చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం లేకపోలేదు.

సోషల్‌మీడియాలో శుభాకాంక్షల జోరు

రంగుల పండుగ వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సోషల్‌మీడియాల్లో హోలీ శుభాకాంక్షలతో హోరెత్తిస్తున్నారు. రంగుల రసాయనాలతో హోలీ ఆడుకోవద్దని నిపుణులు చెబుతుంటే యువకులు సామాజిక మాధ్యమాల్లో రకరకాల హోలీ పోస్టింగ్‌లు పెడుతున్నారు. మేసేజ్‌లతో హోలీ శుభాకాంక్షలు చెప్పుకుంటున్నారు.

సమీనాకు డాక్టరేట్



అవార్డు అందుకుంటున్న సమీనా

సిరిసిల్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కరోనా సమయంలో విశిష్ట సేవలు అందించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో క్షయ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం, ఉచిత వైద్య సేవలు అందించినందుకు సిరిసిల్లకు చెందిన మహ్మద్ సమీనాకు డాక్టరేట్‌తోపాటు నారీశక్తి అవార్డు లభించింది. ఆదివారం ఆసియా కల్చరల్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సర్వీసెస్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో గౌరవ డాక్టరేట్, భారతీయ నారీ శక్తి ఇంటర్నేషనల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సమీనాను పలువురు అభినందించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

కోనరావుపేట, మార్చి 24 : కోనరావుపేట మండలం మంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంగళపల్లె ప్రభుత్వ పాఠశాలలో చదివిన 2007-08 ఏడో తరగతి విద్యార్థులు కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం భోజనాలు చేసి సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులు గురువులు మాధవరెడ్డి, భూపాల్ రెడ్డి, హరిత, పూర్వ విద్యార్థులు ఉప్పుల శ్రీకాంత్, కోటగళ్ల దినాకర్, ప్రశాంత్, మధు, మల్లేశం, విమల, మౌనిక, శ్రీలత, పల్లవి, గోదావరి ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమంతోనే కాంగ్రెస్‌లో చేరికలు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట, మార్చి 24 : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్ నుంచి చేరికలు పెరుగుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో ఆదివారం బీఆర్‌ఎస్ నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఎక్కువ స్థానాల్లో గెలిపించడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. ప్రజలు గెలిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి కోసం కష్టపడుతోందని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని అన్నారు. వాటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంద న్నారు. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి న వారిలో మాజీ సర్పంచ్ మెరుగు నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ రావు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి, తాళ్లపెల్లి ముత్తయ్య గౌడ్‌తోపాటు 200 మంది ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఫిరోజ్ పాషా, చందనగిరి గోపాల్, కచ్చకాయల ఎల్లయ్య, అబ్దుల్ రషీద్, తాళ్లపల్లి ప్రభాకర్, గొట్టే రుక్మిణి, బొర్ర రవీందర్, గణేష్, మానుక సత్యం తదితరులు ఉన్నారు.

ఖర్జూర పండు.. పోషకాలు మెండు



(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ఎన్నో పోషకాలు ఉన్న ఎడారి పండు ఖర్జూరం. ఔషధ గుణాలు ఎక్కువగా ఉన్న ఖర్జూరతో ముస్లింలు రంజాన్ మాసంలో ఉపవాసాన్ని విరమిస్తారు. సాధారణ రోజుల్లో ఖర్జూర మార్కెట్‌లో తక్కువగా కనిపించిన రంజాన్ మాసంలో ఎక్కువగా దిగుమతి అవుతుంది. 40 రకాల్లో మార్కెట్‌లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. గల్ఫ్ దేశాల నుంచి అందులో అత్యధికంగా సాగుచేసే ఇరాక్, ఇరాన్, సౌదీ అరబ్, యెమెన్, అల్జీరీయా, మోరాకో దేశాల నుంచి 80శాతం వరకు హైదరాబాద్, బెంగుళూర్ వంటి నగరాలకు లక్షలాది టన్నులు దిగుమతి అవుతుంది. ఖర్జూర పండ్లతో అత్యంత ఖరీదైదని అజ్వా ఖర్జూరం కిలో రూ.1800 నుంచి రెండు వేల వరకు ధర పలుకుతుంది. మిగతా రకాలు రూ.60 నుంచి రూ.600 వరకు ఉంటాయి.

ఖర్జూరలో ఉండే పోషకాలు

ఖర్జూర పండ్లలో పోషకాలు ఔషధ గుణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇందులో గ్లూకోజ్, ఫ్రూటోజ్ వంటి ప్రకృతి సిద్ధమైన చక్కెర పదార్థాలు ఉన్నాయి. దీంతో శరీరంలో త్వరగా కలిసిపోయి శక్తినిస్తాయి. వంద గ్రాముల ఖర్జూర పండ్లలో నీరు 15.3 శాతం, ప్రోటీన్‌లు 2.5 శాతం, కొవ్వు 0.4 శాతం, కార్బోహైడ్రేట్ 75.8 శాతం ఉంటాయి. 120 మిల్లీ గ్రాముల కాల్షియం, 50 మిల్లీ గ్రాముల పాస్పరసం, 7.3 మిల్లీ గ్రాముల ఇనుము, 3 మిల్లీ గ్రాముల విటమిన్ సీ, కొంత విటమిన్ బీ వంటివి ఉన్నాయి. ఖర్జూరం ద్వారా కొలస్ట్రాల్ పెరుగుతుందనే భయం లేదు. వంద గ్రాముల్లో 315 క్యాలరీలు ఉన్నాయి.

మహిళలకు ఎంతో ఉపయోగం

ఆరోగ్యం, సౌందర్యాన్ని పెంచే ప్రకృతి ఫలమైన ఖర్జూర మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. మహిళల్లో పోషక లోపం ఎక్కువగా ఉంటుంది. వారికెంతో ఖర్జూర శక్తి నిస్తుంది. ప్రతీరోజు గ్లాసు పాలతోపాటు ఖర్జూరాలను తింటే పరిపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది.

నిల్వ ఉంచుకునే పద్ధతి

ఖర్జూరాలను నిల్వ ఉంచుకోవడానికి కొన్ని పద్ధతులు పాటించాలి. గాలి చొరబడకుండా డబ్బాలో పెట్టి రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే నెలరోజులు నిల్వ ఉంటాయి. ఎక్కువ ఖర్జూరాలు నిల్వ ఉంచుకోవాలనుకుంటే మరికొన్ని పద్ధతులు ఉంటాయి. ఖర్జూరాలు ప్రాసెసింగ్ ద్వారా పంచదార, జామ్, జెల్లి, జ్యూస్, సిరప్‌గా మార్చి విక్రయిస్తుంటారు.



మార్కెట్‌లో విక్రయిస్తున్న ఖర్జూరాలు

క్షయవ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుమన్ మోహన్‌రావు



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుమన్ మోహన్‌రావు

సిరిసిల్ల టౌన్, మార్చి 24 : క్షయ వ్యాధి రహిత జిల్లాగా 2025 నాటికి తీర్చిదిద్దాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుమన్ మోహన్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మోహన్‌రావు మాట్లాడుతూ క్షయ(టీబీ)వచ్చిన వారికి ఇతర వ్యాధులు కూడా వ్యాపిస్తాయన్నారు. బాధితులను గుర్తించి వారికి వ్యాధి చికిత్స అందించాలన్నారు. క్షయ వ్యాధి వచ్చిన బాధితులకు ఊపిరితిత్తులకు ఇతర అవయవాలకు వ్యాపిస్తుంద న్నారు. వ్యాధికి ప్రభుత్వం మందులను అందుబాటులోకి తీసుకొచ్చిందని, సకాలంలో గుర్తించి మందులు వాడితే వ్యాధి తగ్గిపోతుందని అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోనం సందర్భంగా విద్యార్థులకు క్షయ వ్యాధిపై వ్యాస రచన పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం పోటీలో విజేతలకు బహుమతులు, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంస పత్రాలతో పాటు మెమోంటోలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్‌వో శ్రీరాములు, వైద్యులు రజిత, నయిమ్ జహన్, క్షయ కో ఆర్డినేటర్ బిగిందర్, సిబ్బంది రాజ్‌కుమార్, బాలయ్య, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రోడ్డుపై పడిన చెట్టు తొలగింపు

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన



చెట్టును తొలగిస్తున్న సిబ్బంది

గంభీరావుపేట, మార్చి 24 : గంభీరావుపేట మండల కేంద్రంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును ఎట్టకేలకు తొలగించారు. ఎల్లమ్మ వీదిలో ఇటీవల కురిసిన ఈదురు గాలుల వడగళ్ల వర్షానికి చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో వాహనాల రాకపోకలు ఇబ్బంది ఏర్పడి ప్రజలు అవస్థలు పడ్డారు. ఈ విషయమై 'సమస్యలు పట్టించుకోరూ' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ఆది వారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించా రు. ఆదివారం పంచాయితీ సిబ్బంది చెట్టును తొలగించారు.

ఇస్కాన్ ఫాంలో హోలీ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న కేకే మహేందర్‌రెడ్డి

తంగళ్లపల్లి, మార్చి 24: తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామ శివారులో ఇస్కాన్ ఫామ్‌లో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) ఆధ్వర్యంలో గౌరీ పూర్ణిమ(హోలీ) వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. హరి నామ సంకీర్తనం, గౌర నితాయ్ మహా అభిషేకం, మంగళ హారతి వంటి కార్యక్రమలతోపాటు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జల్లం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్‌దాస్‌పేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్థానిక అశ్విని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నేత్ర కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ వైద్యుడు సత్యనారాయణస్వామి, అభినయ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 22 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు.

కొట్టుకుపోయిన గరక ఒర్రె చెక్ డ్యాం

- మరమ్మతు చేపట్టని అధికారులు - నీటి కోసం అల్లాడుతున్న వన్యప్రాణులు



గరక ఒర్రె వద్ద కొట్టుకుపోయిన చెక్ డ్యామ్

కోనరావుపేట, మార్చి 24 : అటవీ ప్రాంతంలోని గరక ఒర్రె వద్ద చేపట్టిన చెక్ డ్యాం వరద తాకిడికి కొట్టుకపోయింది. దాని స్థానంలో అటవీ శాఖ అధికారులు మరమ్మతు చేపట్టకపోవడంతో వేసవి కాలంలో వన్యప్రాణులు దాహార్తి కోసం విలవిలలాడుతున్నాయి. కోనరావుపేట మండలం మరిమడ్ల అటవీ ప్రాంతంలోని గరక ఒర్రెలో అధికారులు నీటిని నిలువ ఉంచడం కోసం అటవీశాఖ అధికారులు మూడు సంవత్సరాల క్రితం చెక్ డ్యాం నిర్మించారు. గత సంవత్సరం భారీ వర్షాలతో వరద తాకిడికి కొట్టుకుపోయింది. మళ్లీ నిర్మించకపోవడంతో నీరు నిల్వలేక వన్యప్రాణులు దాహార్తి కోసం వేసవిలో విలవిలలాడుతున్నాయి. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించాలని, చెక్ డ్యాం నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలి

- దిలీప్, మరిమడ్ల

అటవీ ప్రాంతంలోని గరక ఒర్రెలో అటవీ శాఖ అధికారులు నిర్మించిన చెక్ డ్యాం వరద తాకిడికి కొట్టుకుపోయింది. దీంతో వన్యప్రాణులు దాహార్తి కోసం జనంలోకి వచ్చి కుక్కల దాడిలో మృతి చెందుతున్నాయి. అధికారులు స్పందించి చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలి.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

RENT/LEASE

★ కరీంనగర్‌లోని నాకా చౌరస్తా (భగత్‌నగర్ చౌరస్తా)లో గల LIC బిల్డింగ్‌లోని గ్రౌండ్ ఫ్లోర్ 2800Sft. గలది ఆఫీసులకు, బ్యాంకులకు మరియు కమర్షియల్‌కు మొదలగు వాటికి అద్దెకు లేదా లీజుకు ఇవ్వబడును. సెల్: 9849622119, 9000767767

AJK-185801

PLOTS FOR SALE

★ KUDA Layout Plots for Sale Ready to House Construction at Near Gorrekunta, Potharajupally, Warangal. Contact : Srikanth : 7013397258, 8328168015

AJW-159731

PLOTS FOR SALE

★ KUDA Layout Plots for Sale Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, Contact : Srikanth : 7013397258, 8328168015

AJW-159730

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640

జగిత్యాల :- సెల్: 99854 11262

మెట్‌పల్లి :- సెల్: 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238









హోలీ శుభాకాంక్షలతో
ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజిబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్
ఏపిఆర్ - ఎర్రమంజిల్ | సినిమాస్ - చందానగర్
ఏపిఆర్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి | జిబిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్ప్రైమాల్ - సనత్‌నగర్
జిఎస్‌ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
పి.సి.సి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జి.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ | మరియు మీ అభిమాన థియేటర్లలో

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మానకొండూర్, మార్చి 24: వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి ఎలుబాక కార్తీక్ (26) అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారెడ్డిపల్లికి చెందిన ఎలుబాక శ్రీనివాస్ అనే వ్యక్తికి ఇద్దరు కుమారులు శివప్రసాద్, కార్తీక్ ఉన్నారు. వీరు కరీంనగర్‌లోని వెల్డింగ్ షాపులో పని చేస్తున్నారు. రెండో కుమారుడు కార్తీక్ వారి బంధువుల అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని కుటుంబ సభ్యులకు తెలిపాడు. పెద్దకుమారుడు పెళ్లి అయిన తర్వాత చేస్తామని కుటుంబ సభ్యులు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆ అమ్మాయికి తల్లిదండ్రులు వేరే పెళ్లి నిశ్చయించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైౖ కార్తీక్ ఈ నెల 22న(శుక్రవారం) మానకొండూర్ మండలంలోని సదాశివపల్లి గ్రామంలోని మామిడితోటలో రాత్రి వేళ పురుగుల మందు తాగాడు. అనంతరం తన అన్నకు ఫోను ద్వారా తెలిపాడు. సంఘటనా స్థలానికి వెళ్లిన అన్న 108లో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. పరిస్థితి విషమించడంతో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందినట్లు సీఐ తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్రగాయాలు

కోనరావుపేట, మార్చి 24: కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెంది కాసారాపు స్నేహిత్ బీటెక్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన సిరిమల్ల మహేష్ ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. వీరిద్దరు మర్తనపేట నుంచి ధర్మారానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగివస్తున్న సమయంలో ధర్మారం దర్గా వద్ద బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన పడిపోయారు. తీవ్రగాయాలైన వీరిద్దరిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదాన్ని పరిశీలిస్తే బైక్ అదుపు తప్పి పడ్డారా. లేదా ఏదైనా వాహనం తగిలిపడ్డారా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

హోలీ శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి


సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

హోలీ శుభాకాంక్షలతో
ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల

ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సినీమార్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజిబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | సినిమాస్ - బాలానగర్
ఏపిఆర్ - ఎర్రమంజిల్ | సినిమాస్ - చందానగర్
ఏపిఆర్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి | జిబిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్ప్రైమాల్ - సనత్‌నగర్
జిఎస్‌ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
పి.సి.సి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ | జి.పి.సినిమాస్ - చందానగర్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
SBK FILMS - 9849761038/9652052424

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

హోలీ శుభాకాంక్షలతో
ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల


ONE MEDIA 7799090708

హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి

సంధ్య 35-ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00

హోలీ శుభాకాంక్షలతో విజయవంతమైన 3వ వారం


కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45pm | ఎంజిబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.20pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 3.30,9.30
ఏషియన్ 10.45pm | జి.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
GLOBAL CINEMAS LLP

హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి


శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 11.15am
కోణార్క్ 10.20am | 11.00am
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.35am | జి.పి.సినిమాస్ - చందానగర్ 4.40pm
ఎస్2 నోమ - మల్లాపూర్ 1.05pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm | జి.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm
కళారత్న మూవీస్ 7815971127/9848028739

ప్రేక్షకులు మెచ్చిన చిత్రం నేడే చూడండి
హోలీ శుభాకాంక్షలతో


సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 11.15am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm | జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2నోమ - మల్లాపూర్ 1.15pm | నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
NTR CINEMAS 9030161717

విజయవంతమైన 2వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న
హోలీ శుభాకాంక్షలతో


సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
BHUVANESHWARI PICTURES

హోలీ శుభాకాంక్షలతో
ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

హోలీ శుభాకాంక్షలతో విజయవంతమైన 3వ వారం


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

HEART - WARMING ENTERTAINER
హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి


ప్రసాద్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 6.05pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm | ఏషియన్ సినీమార్ - ఆర్.సి.పురం 1.15,10.30
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 5.30pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.20pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,7.15
గలేరియా - పంజాగుట్ట 1.50pm | ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm | ఎంజిబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15pm
ఏపిఆర్ - ఎర్రమంజిల్ 4.50pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.10pm
ఏపిఆర్ - ముసారాంబాగ్ 5.45pm | సినిమాస్ - బాలానగర్ 8.10pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 7.40pm | సినిమాస్ - చందానగర్ 8.10pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.50pm | జిబిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.15
ఎస్2 నోమ - మల్లాపూర్ 7.15pm | మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
జిఎస్‌ఎమ్ - మదీనగూడ 4.30pm | స్ప్రైమాల్ - సనత్‌నగర్ 5.00pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50pm | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 6.15pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm | జి.పి.సినిమాస్ - చందానగర్ 10.50,7.30
పి.సి.సి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55pm
DISTRIBUTION BY PVR INOX PICTURES

కన్నుల పండువగా నృసింహుడి తెప్పోత్సవం

- డోలోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



బ్రహ్మపుష్కరిణి (కోనేరు)లో యోగ నారసింహుడి డోలోత్సవం

ధర్మపురి, మార్చి 24: ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి (యోగ) తెప్పె, డోలోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య మధ్యాహ్నం వేళలో ఉత్సవమూర్తులను సేవలపై ఆశీనులు చేశారు. అనంతరం ఆలయం నుంచి బ్రహ్మ పుష్కరిణి (కోనేరు) వరకు తీసుకువచ్చారు. స్వామి వారల సేవలను హంస రూపంలో గల నూతన వాహనం పైన ఉంచి బ్రహ్మ పుష్కరిణి నీటిలో ఐదుసార్లు ప్రదక్షిణాలు చేయించగా అర్చకులు తెప్పోత్సవం జరిపారు. అటు తరువాత స్వామివారల సేవలను బ్రహ్మ పుష్కరిణి మధ్య గల మండపంలోని ఊయలపై ఆశీనులు చేశారు. సాంప్రదాయ రీతిలో యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యులు నేతృత్వంలో స్వామి వారల డోలోత్సవం జరిపారు. భక్తులు ఉత్తర ద్వారం గుండా లోనికి ప్రవేశించి స్వామి వారలను దర్శనం చేసుకున్నారు. బ్రహ్మ పుష్కరిణి అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించగా శోభిల్లింది. రాత్రి 10 గంటలవరకు ఉత్సవం కొనసాగింది. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ ఉదయ్‌కుమార్, పలువురు ఎస్‌ఐలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఉత్తర ద్వారం గుండా లోనికి ప్రవేశించి, స్వామి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ పాల్గొన్నారు.

● పోటెత్తిన భక్త జనం

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో ఆదివారం భక్తులు పోటెత్తారు. ఈ నెల 20 నుంచి జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి, అనుబంధ ఆలయాల్లో భక్తి పారవశ్యం ఉప్పొంగింది. భారీగా తరలి వచ్చి భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించారు. అనంతరం భక్తులు స్వామి వారల చెంతకు చేరారు. భక్తుల నరసింహ నామస్మరణలు...మహిళల పూనకాలు, విధి విధాన పూజలతో ఆలయాలు కిట కిటలాడాయి. ఉగ్ర నారసింహుని ఆలయం వద్ద వల్లుబండ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారలకు ప్రీతి అయిన పట్టె నామాలు, కోరె మీసాలు సమర్పించారు. నృసింహుడికి మహిళలు కుంకుమ పూజలు జరిపారు. ఆలయం పక్షాన సుమారు 10 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, సిబ్బంది తగు సేవలు అందించారు. ఆర్యవైశ్య, నిత్యాన్న సత్రం సంఘం కోశాధికారులు రంగ శంకరయ్య, జక్కు దేవేందర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, రైస్‌మిల్ యజమానులు ఇనుగంటి వేంకటేశ్వర్ రావు, గునిశెట్టి రవీందర్, శ్రీనివాస్, మురికి శ్రీనివాస్, అక్కెనపెల్లి రాజేందర్, సేవలు అందించారు. కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో 150 కిలోల పెరుగు, 5,000 మజ్జిగ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సత్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ ప్రారంభించారు. నిజమాబాద్ జిల్లా డొంకేశ్వరం గ్రామానికి చెందిన వేల్పూరి శ్రీయాన్ అనే రెండేళ్ల బాలుడు తప్పిపోగా పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా కుటుంబ సభ్యులకు అప్పగించాడు. ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఉదయ్‌కుమార్, పలు వురు ఎస్‌ఐలు బందోబస్తు నిర్వహించారు.

● నిత్య పూజలు..హోమాలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాల వద్ద యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నేరెళ్ల విజయ్ స్థాపిత దేవతా, విశ్వక్సేన, గరుడ, నరసింహ హోమాలు, నిత్య హవనం, బలిహరణములు, సుదర్శన హోమాలు ప్రత్యేకంగా జరిపారు.

● రూ. 5,76,704 ఆదాయం

బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలగో రోజు ఆలయానికి రూ. 5,76,704 ఆదాయం లభించింది. ఇందులో వివిధ రకాల పూజల టిక్కెట్లు విక్రయించగా రూ 2,05,313, ప్రసాదాలు విక్రయించగా రూ 2,94,000 లభించాయి. అలాగే అన్నదానం కోసం రూ 77,391 భక్తులు, దాతలు విరాళాలు సమర్పించినట్లు ఈవో తెలిపారు.

● బ్రహ్మోత్సవాల్లో నేడు..

బ్రహ్మోత్సల్లో భాగంగా ఈ నెల 25న సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు బ్రహ్మ పుష్కరిణి లో శ్రీ కొత్త లక్ష్మీ నరసింహ స్వామి తెప్పోత్సవం, డోలోత్సవం ఉంటుంది. శేషప్ప కళా వేదికపై ఉదయం శ్రీ సద్గురు త్యాగరాజ సంగీత ఆరాధనోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఉదయం 9 గంటల నుంచి 10 వరకు నగర సంకీర్తన, పూజా కార్యక్రమాలు, కొరిడే రమాదేవిచే త్యాగరాజ జీవిత చరిత్ర ప్రసంగం ఉంటుంది. 11 నుంచి పంచరత్న గానాలు, రాత్రి వేళలో పంచరత్న గానాలు ఉంటాయి. స్థానిక కళాకారులు సంగనభట్ల నరేందర్, సుభాషిణి, కరీంనగర్‌కు చెందిన డాక్టర్ తిరుమలచే భక్తి సంగీత విభావరి, తత్వమసి చంద్రకాంత్ బృందంచే కథక్ నృత్య ప్రదర్శన ఉంటుందని ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.



ధర్మపురి క్షేత్రంలో పోటెత్తిన భక్త జనం



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



క్యూలైన్‌లో స్వామి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

అంతర్గాం, మార్చి 24: రామగుండం-పెద్దపేట రైల్వేస్టేషన్ల మధ్య డౌన్‌లైన్ పట్టాలపై ఆదివారం గుర్తుతెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి(38) మృతి చెందినట్టు జీఆర్‌పీ ఔట్‌పోస్టు ఇన్‌చార్జి జీ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, నలుపురంగు ప్యాంటు, ఎరుపు రంగు టీ షర్టు ధరించాడని, ఇతర వివరాలు ఏమి తెలియరాలేదని తెలిపారు. ముఖంపై, తలపై తీవ్రగాయాలు ఉండడంతో రైలు ఢీకొని, లేక రైలు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని గోదావరిఖని ఆసుపత్రిలో భద్రపరిచినట్టు, సంబంధీకులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తిరుపతి తెలిపారు.

బాలుడు కిడ్నాప్‌నకు యత్నం

- కేసు నమోదు చేసిన పోలీసులు

మానకొండూర్, మార్చి 24: మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన బొల్ల బత్తుల కార్తికేయ (11) అనే బాలుడిని ఈ నెల 22న కిడ్నాప్‌కు యత్నించిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన రమేశ్ అనే వ్యక్తి చిన్న కుమారుడు కార్తికేయ గ్రామంలో నడుచుకుంటూ వెళుతున్నాడు. ఈ సమయంలో బైక్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి చాక్లెట్ ఇస్తానని చెప్పి కిడ్నాప్‌నకు యత్నించారు. బాలుడు భయంతో పరిగెత్తి ఇంటికి చేరుకున్నాడు. ఆదివారం బాలుడి తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

కోరుట్లలో చిన్నారుల కిడ్నాప్ కలకలం

- ఫైనాన్స్ రికవరీకి వచ్చిన వ్యక్తులుగా గుర్తించిన పోలీసులు



కాలనీలో గుమిగూడిన స్థానికులు

కోరుట్ల, మార్చి 24 : పట్టణంలోని సాయిరాం పుర కాలనీలో వేకవజామున చిన్నారుల కిడ్నాప్ ఉదంతం కలకం రేపింది. కాలనీలో వేకవజామున ఇంటి బయట ఆటలు ఆడుకుంటున్న చిన్నారులను ద్విచక్ర వాహనపై ఎక్కించుకుని పాఠశాల అడ్రస్ చూపాలని సదరు వ్యక్తులు కోరగా అడ్రస్ చూపడానికి చిన్నారులు ద్విచక్ర వాహనం ఎక్కారు. పక్కనే ఉన్న వారు పిల్లలను ఎక్కడకు తీసుకెళ్తున్నారని ప్రశ్నించడంతో సదరు వ్యక్తులు పిల్లలను దించి వెళ్లిపోయారు. అనుమానం వచ్చిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్ తమ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ద్విచక్ర వాహనంపై ఎక్కిన బొమ్మెన విశ్వేష్ (8), బొమ్మెన విఘ్నేష్ (9)లను జరిగిన విషయంపై పోలీసులు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ప్రాంతంలో ఓ ఇంట్లో అద్దెకుంటున్న సిద్దు అనే వ్యక్తి గురించి ఇద్దరు వ్యక్తులు నంబర్‌లేని ద్విచక్ర వాహనంపై వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. సదరు ఇంటి యజమాని వారు ఎందుకు వచ్చినట్లు ఆరా తీయగా ఇంటిలో కిరాయికి ఉంటున్న వ్యక్తి బ్యాంకులో రుణం తీసుకుని బాకీ ఉన్నట్లు వచ్చిన వ్యక్తులు వివరించినట్లు తెలిసింది. ప్రైవేట్ బ్యాంకులో రికవరీ చేసే బ్యాంక్ సిబ్బందిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. కాలనీకి వచ్చిన వ్యక్తులు వేకవజామున నంబర్ లేని వాహనంతో పాటు నైట్ ప్యాంట్ ధరించి రావడంతో కాలనీ వాసులు అనుమానించారని ఎస్ఐ తెలిపారు. విషయం పూర్తిగా తెలియకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో కాలనీ వాసులు అసహనం ప్రదర్శించారు.

ద్విచక్ర వాహనం దహనం

తంగళ్ళపల్లి, మార్చి 24: తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంతో తనకు నష్టం వాటిళ్లుతోందని కోపోద్రిక్తుడైన ఓ యువకుడు బైక్‌ను దహనం చేశాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన హరి ద్విచక్ర వాహనంపై వేములవాడకు బయలుదేరాడు. ఈ క్రమంలో సిద్దిపేట శివారులో ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అదే వాహనంపై వేములవాడకు వెళ్తున్న క్రమంలో సహనం కోల్పోయి నేరెళ్ల శివారుకు చేరుకోగానే రోడ్డు పక్కన ద్విచక్ర వాహనాన్ని నిలిపి తగులబెట్టాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

-ఎస్‌యూ వీసీ సంకశాల మల్లేష్



మాట్లాడుతున్న ఎస్‌యూ వీసీ సంకశాల మల్లేష్

గణేశ్‌నగర్, మార్చి 24: విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని శాతవాహన ఉప కులపతి ఆచార్య సంకసాల మల్లేష్ అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంలోని యూని వర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఏడు రోజుల రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ సెమినార్స్ ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇలాంటి రీసెర్చ్ మెథడాలజీ కోర్సులు రీసెర్చ్ స్కాలర్లకి చాలా ఉపయోగపడతాయన్నారు. ఆచార్య చన్న బసవయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలకు రీసెర్చ్ ద్వారా సమాధానాలు వెతికే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ డైరెక్టర్ డా.ఎస్‌వి.శ్రీరంగప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కోర్సు నిర్వహించడానికి తనను ప్రోత్సహించిన శాతవాహన అధికారులను, కోర్సులో చేరి విజయవంతం చేసినటువంటి రీసర్చ్‌స్కాలర్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో కోర్సు కో డైరెక్టర్ డాక్టర్ ఈ మనోహర్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎం.మనోజ్‌కుమార్, కృష్ణకుమార్, డాక్టర్ కే తిరుపతి, అజీజ్, విజయ్ సావిత్రి, ఇతర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు సన్మానం



మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామడుగు, మార్చి 24: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరేళ్ల శారదకు ఆదివారం ఘన సన్మానం చేశారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా నియమితులై మొదటి సారిగా మండలంలోని తన స్వగ్రామమైన వెదిర గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని వేంకటేశ్వర, మార్కండేయ, రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోల రమేశ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుడ్ల భవాని, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా

- పుట్టినరోజు వేడుకలు వచ్చి అనంతలోకాలకు

మల్లాపూర్, మార్చి, 24 : జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని మిత్రుడి పుట్టిన రోజు వేడుకలకు వచ్చిన సాయమల్ల శివకుమార్ (20)అనే యువకుడు బావిలో మునిగి శనివారం మృతి చెందాడు. ఆదివారం ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..నిజామాబాద్ జిల్లా మాక్లూరు మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన శివకుమార్ మండలం లోని చిట్టాపూర్ గ్రామంలోని తన మిత్రుడి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన డానికి వచ్చాడు. మిత్రులతో కలసి గ్రామ శివారులోని చెరువు సమీపంలోని బావి వద్దకు వెళ్లారు. బావిలోకి ఒకరు తరువాత ఒకరు దుకారు. శివకుమా ర్‌కు ఈత రాకపోవడంతో బావిలో మునిగిపోయాడు. తోటి మిత్రులు ఎంత వెతికిన శివకుమార్ కనిపించకపోవడంతో గ్రామస్థులకు, పోలీసులకు సమచారం అందించారు. సంఘటన స్థలానికి వచ్చిన ఎస్సై కిరణ్‌కుమార్ గజ ఈతగాళ్లతో మృత దేహాన్ని వెలికి బయటకు తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని మెట్‌పల్లి ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అదిం చారు. మృతుడు సాయమల్ల శివకుమార్ తల్లి భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమతి లేని పేలుడు పదార్థాల స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకుంటున్న పేలుడు పదార్థాలు

చందుర్తి, మార్చి 24: అనుమతులు లేకుండా నిలువ చేసిన జిలిటెన్ స్టిక్స్ కంప్రెసర్ ట్రాక్టర్‌ను చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామ శివారులో పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం.. రామారావు పల్లి గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో విచ్చలవిడిగా జిలిటెన్ స్టిక్స్ ట్రాక్టర్ సంచరిస్తున్నట్లు సమాచారం మేరకు డ్రిస్టిక్ బాంబ్ స్క్వాడ్‌తో సంఘటన స్థలానికి చేరుకొని తనిఖీలు చేపట్టి 24 డిటోనేటర్స్, 16 స్లారీ కంకులు, రెండు బైండింగ్ వైర్ల కట్టలు, ఒక డైనమా, ఒక ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు, రామారావు పల్లెలో గ్రామానికి చెందిన కొమిరె మల్లయ్య తన కంప్రెసర్ ట్రాక్టర్‌ను గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పూడిక తీసేందుకు సిద్ధం కాగా ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అంగరంగ వైభవంగా నర్సింహస్వామి రథోత్సవం



కిషన్‌రావుపేట రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వెల్గటూర్, మార్చి 24: మండలం లోని కిషన్‌రావుపేట శ్రీ నాగపల్లి లక్ష్మి నర్సింహస్వామి రథోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని అందంగా అలంకరించిన పీఠంపై రథంలో నిలిపి రథోత్సవం నిర్వహించారు. ఉదయం ప్రాభోధిక, విష్వక్సేన విధి, చతుఃస్థానార్చన, హోమం నిర్వహించారు. సాయంత్రం రథబలి, పుష్పయాగం, ఏకాంతసేవ, గ్రామబలి, రథోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారిని రోజుకో రీతిన పూజలు నిర్వహించి, చివరి రోజు రథోత్సవం జరిపారు. స్వామి వారి రథోత్సవం ముందు మహిళలు కోలాటం ఆకట్టుకుంది. భక్తులు రథోత్సవంతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిపై బుకా గులాలు చల్లి మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు తరిలి రావడంతో ఆలయాల ప్రాంతం కిక్కిరిసి పోయింది. స్వామి వారికి కొబ్బరి కాయలు కొట్టి చల్లంగా చూడమని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఓదెలలో మల్లన్న సన్నిధిలో

భక్తుల సందడి

ఓదెల, మార్చి 24: మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రానికి ఆదివారం మొక్కులను సమర్పించేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఆదిలాబాద్, మంచిర్యాల, చిట్యాల, మండలాల నుంచి అధికంగా తరలివచ్చిన భక్తులు ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించి స్వామివారికి సమర్పించారు. అలాగే మల్లికార్జునస్వామికి బోనాలతో మొక్కులను సమర్పించిన అనంతరం, ఆలయంలో కోడేలతో ప్రదక్షిణ చేసి మొక్కులను సమర్పించారు. అనంతరం ఆలయంలో అర్చనలు నిర్వహించా రు. మరో 15 రోజుల్లో వచ్చే ఉగాది పర్వదినానికి ముందు భక్తులంతా భ్రమరాంబ మల్లికార్జున స్వామిని, మదన పోచమ్మ, బంగారు పోచమ్మలకు మొక్కులను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.



కోడే మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు



ఆలయంలో పట్నాలు వేస్తున్న ఒగ్గు పూజారులు

ఘనంగా స్వామివారల డోలోత్సవం

వేములవాడ, మార్చి 24: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో స్వామివారల డోలోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. త్రిరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం రాత్రి శ్రీస్వామివారి కల్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన ఊయలలో శ్రీపార్వతీరాజరాజేశ్వర స్వామి, శ్రీలక్ష్మిఅనంతపద్మనాభస్వామివారల ఉత్సవ విగ్రహాలను ఉంచి డోలోత్సవం నిర్వహించారు. అంతకుముందు ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు శ్రీపార్వతీరాజరాజేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



డోలోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ఫంక్షన్‌హాళ్లలో చోరీలకు పాల్పడిన

నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైం, మార్చి 24: ఫంక్షన్‌హాళ్లలో చోరీలకు పాల్పడిన నిందితులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ ఖాన్‌పురాకు చెందిన మహమ్మద్ రహీం బొమ్మకల్ ఫ్లైఓవర్ సమీపంలోని ఓ జిమ్ సెంటర్ ట్రైనర్‌గా పని చేస్తున్నాడు. ఆ సెంటర్‌కు ఈత నేర్చుకునేందుకు వెళ్లిన 12 ఏళ్ల బాలుడితో పరిచయం ఏర్పడగా ఇద్దరూ సులువుగా సంపాదించాలని ఉద్దేశంతో ఫంక్షన్‌హాల్స్‌లో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఫంక్షన్స్ జరిగే ఫంక్షన్ హాళ్ల సమాచారాన్ని రహీం తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ ఫైసన్ బిన్ హదితో తెలుసుకునేవాడు. ఆ ఫంక్షన్‌హాల్స్‌కు రహీం, బాలుడిని తన బైక్‌పై తీసుకువెళ్లేవాడు. రహీం బైక్‌పై బయటే ఉండగా, బాలుడు ఫంక్షన్‌హాల్స్ లోపలికి వెళ్లి శుభకార్యాలకు వచ్చిన అతిథుల హ్యాండ్ బ్యాగ్స్ నుంచి బంగారు ఆభరణాలు, నగదు దోచుకుని బైక్‌పై పారిపో యేవారు. కరీంనగర్, బొమ్మకల్, అలుగునూర్, హుజురాబాద్‌లోని పలు ఫంక్షన్ హాళ్లలో దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణాలు, ల్యాప్‌టాప్, డబ్బులు చోరీ చేశారు. ఆభరణాల్లో కొన్నింటిని విక్రయించేందుకు శనివారం వరంగల్‌కు బాలుడు, ఫైసన్ బిన్ హాదిలు కలిసి బైక్‌పై వెళ్తుండగా ఎల్‌ఎండీ ఎస్ఐ బి.చేరాలు అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు గ్రాముల బంగారు ఉంగరాలు, రెండు సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, బైక్‌ను స్వాధీన చేసుకున్నారు. నిందితులు ఇద్దరిని రిమాండ్ చేశారు. ముఖ్య నేరస్తుడైన మహమ్మద్ రహీమ్‌ను పట్టుకునేందుకు టాస్క్‌ఫోర్స్ సీఐ రవీందర్, ఎస్‌బీఐ సృజన్‌రెడ్డి, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, ఎల్‌ఎండీ ఎస్సై చేరాలు ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేశారు. దొంగిలించిన బంగారు సొత్తుతో పారిపోదామని మహమ్మద్ రహీం కరీంనగర్ బస్టాండ్‌కు వెళ్తుండగా ఆదివారం జడ్పీ కార్యాలయం ఎదుట పోలీసులు అరెస్టు చేశారు. 150 గ్రాముల బంగారు ఆభరణాలను, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ముగ్గురు నింది తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్‌ఎండీ ఎస్సై బి చేరాలు, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, హెడ్ కానిస్టేబుల్ అంజ నే యులు, కానిస్టేబుల్ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని సీపీ అభినందించారు.



నిందితుల అరెస్టు చూపుతున్న ఎస్సై చేరాలు

పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు



దున్నపోతును ఊరేగిస్తున్న రైతులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: పంటలు సమృద్ధిగా పండాలని ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఆదివారం సింగసముద్రం మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పురవీధులు గుండా డప్పుచప్పుళ్ల మధ్య దున్నపోతును ఊరేగించారు. ఏటా దున్నపోతును ఊరేగించి వదిలి పెట్టడంతో పాటు సింగసముద్రం మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకోవడంతో పంటలు సమృద్ధిగా పండుతాయని రైతుల ప్రగాఢ విశ్వాసం. మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా దున్నపోతును వదిలి పెట్టామని రైతులు పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌పై నమ్మకం కోల్పోయిన నాయకులు, కార్యకర్తలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: బీఆర్ఎస్‌పై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే నమ్మకం లేకుండాపోయిందని, ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్‌లో చేరుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుగ్గరాజేశ్వరతండా బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవినాయక్ ఆధ్వర్యంలోని 20 మంది నాయకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ప్రజల్లో బీఆర్ఎస్‌కు జనాదరణ తగ్గిందన్నారు. అవినీతి, అక్రమాలు, నాయకుల అరాచకాలకు విసుగు చెంది కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు పాటుపడాలని కోరారు. నాయకులు లక్ష్మారెడ్డి, లింగాగౌడ్, బాబు, బుచ్చాగౌడ్, గణపతినాయక్, రాజేందర్‌నాయక్, రాజునాయక్, ప్రవీణ్‌నాయక్, రవినాయక్, నరేశ్‌నాయక్, మోతీలాల్‌నాయక్, తిరుపతినాయక్, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులో పోలీసుల తనిఖీలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 24:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట పోలీసులు అప్రమత్తమయ్యారు. మండలంలోని ఆగ్రహారం గ్రామంలోని ఓ కిరాణా దుకాణంలో కొనసాగుతున్న బెల్ట్ షాప్‌లో ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. అమ్మకానికి సిద్ధంగా ఉన్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

చేనేత రంగం వెనుకబాటుకు కేటీఆరే కారణం

తంగళ్లపల్లి, మార్చి 22: కేటీఆర్ సిరిసిల్ల నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటి నుంచి చేనేత రంగం వెనుకబాటుకు గురైందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ అన్నారు. ఆదివారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజల సమస్యలను గాలికొదిలేసి సంపాదన కోసం ఆరట పడ్డారని విమర్శించారు. పదేళ్ల అధికార అహంతో తాను చేసిందే చట్టంగా కేటీఆర్ పాలన సాగించారన్నారు. అకాల వర్షాలకు సిరిసిల్ల రైతులు ఆగమవుతుంటే పట్టించుకోకుండా లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన కవితను విడిపించడానికి తిరుగుతున్నారని విమర్శించారు. జిల్లా సేవదల్ అధ్యక్షులు మోర రాజు, పట్టణ అధ్యక్షులు నెరల్లా నరసింగం గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, ఎంపీటీసీ బైరినేని రాము, నాయకులు శ్రీకాంత్ గౌడ్, గడ్డం మదుకర్, చుక్క శేఖర్, ప్రశాంత్, సామల గణేష్ పాల్గొన్నారు.

టెట్ ఫీజు తగ్గించాలి

తంగళ్లపల్లి, మార్చి 24: టెట్ పరీక్ష ఫీజును ప్రభుత్వం తగ్గించాలని బీఆర్ఎస్ యూత్ నాయకులు చిలివేరి చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం తంగళ్లపల్లి మండలం బద్దనపల్లి గ్రామంలో యూత్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టెట్ 2024 ఫీజును విద్యాశాఖ భారీగా పెంచిందన్నారు. గత ప్రభుత్వంలో ఒక పరీక్షకు ఫీజు రూ.200, రెండు పరీక్షలు రాస్తే రూ.400 మాత్రమే ఉందన్నారు. ప్రస్తుతం త్వరలో జరిగే టెట్ ఫీజు రూ.1000, రెండు పరీక్షలు రాస్తే రూ.2 వేలకు పెంచిందన్నారు. దీంతో నిరుపేద మధ్య తరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ నిరుద్యోగుల కోసం ఫీజు లేకుండా ఉచితంగా పరీక్షలు రాసే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే ఫీజులు పెంచడం సరికాదని, అభ్యర్థులపై పెను భారం పడుతుందని తక్షణమే టెట్ ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కో ఆప్షన్ సభ్యుడు ఎండి తాజుద్దీన్, ఇమ్మనేని అమర్‌రావు, పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, చెన్నమనేని రాజేశ్వరరావు, సుంచుల జీవన్, బరిగెల జగదీష్, కోల నవీన్‌కుమార్, గడ్డమీది వరుణ్, కోల సాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రైతులకు న్యాయం

ఇల్లంతకుంట, మార్చి 24: రైతులకు కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి అన్నారు. అనంతారం గ్రామానికి చెందిన చంద్రయ్య అనే రైతు తనకు న్యాయం చేయాలని రోడ్డుకు అడ్డంగా ఆదివారం ముళ్లకంప వేయగా కాంగ్రెస్ నాయకులు వెళ్లి రైతుకు సర్దిచెప్పారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతో రైతుకు నష్టం జరుగుతుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి న్యాయం చేస్తామన్నారు. గత ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అనిచెప్పి ఏనాడూ వారి సంక్షేమానికి పాటు పడలేదన్నారు. నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నాయకులు కనుకరెడ్డి, బదుగు లింగం, రాజేశం పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడికి పరామర్శ

సిరిసిల్ల టౌన్, మార్చి 24 : అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశంను ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని బీవైనగర్‌లో ఆయన ఇంట్లో కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, నాయకులు పరామర్శించారు. మల్లేశం ఆరోగ్య విషయాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మల్లేశం త్వరగా కోలుకోవాలన్నారు. కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్ పాల్గొన్నారు.

వానొస్తే.. రాకపోకలు బంద్

- ఒంటిమామిండ్ల వాగుపై వంతెన నిర్మాణం ఎప్పుడో?
- ఇబ్బందులు పడుతున్న పల్లె ప్రజలు



వాగు ప్రవాహంతో నిలిచిన రాకపోకలు(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు పర్చేందుకు ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయిస్తుంటే పల్లె జనాల కష్టాలు తీరడం లేదు. ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామస్థులకు ఏటా వాన కాలం వచ్చిందంటే కష్టాలు తప్పడం లేదు. ఒంటిమామిండ్ల వాగు ప్రవాహానికి రాకపోకలు స్తంభించిపోతున్నాయి. ఉధృతి తగ్గే వరకు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి. ప్రభుత్వాలు మారినా ఆ గ్రామానికి వాగు తిప్పలు తీరడం లేదు. వాగుపై వంతెన నిర్మాణం ఎప్పుడనిగ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

వాగు ప్రవాహంతో నిర్బంధమే

మండలంలోని అక్కపల్లి గ్రామ శివారులోని ఒంటిమామిండ్ల వాగు వాన కాలంలో ఉధృతంగా ప్రవహిస్తోంది. వానా కాలం వచ్చిందంటే ఆ గ్రామ ప్రజలు ఎప్పుడు ఊరికి చేరుకుంటామోనని ఆందోళన చెందాల్సి వస్తోంది. రోడ్ డ్యామ్‌తో చిన్నపాటి వర్షానికే వాగు దాటనీయడం లేదు. నిత్యం అక్కపల్లి గ్రామం మీదుగా కోనరావుపేట మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు కొనసాగుతుంటాయి. వాగు వస్తే అక్కపల్లి గ్రామం నిర్బంధంలో ఉండాల్సిన దుస్థితి దాపురిస్తోంది. పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని విన్నవించినా ఫలితం లేకుండాపోయిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి తమ వాగు కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

వంతెన నిర్మించాలి

- ప్రదీప్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్



తమ గ్రామ శివారులోని ఒంటిమామిండ్ల వాగు వాన కాలంలో ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగు వస్తే రాకపోకలు నిలిచిపోతాయి. ప్రతి యేటా వాన కాలంలో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వాగు తగ్గేంత వరకు ఏటు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వం నిధులు కేటాయించి వాగుపై వంతెన నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.

ఘనంగా వేంకటేశ్వర, లక్ష్మీనరసింహస్వామి జాతర



స్వామివారి చిత్రపటం అంద జేస్తున్న నాయకులు

కథలాపూర్, మార్చి 24: మండలంలోని తక్కళ్లపల్లి, గంభీర్‌పూర్‌లో జాతరోత్సవాలు ఆది వారం ఘనంగా జరిగాయి. తక్కళ్లపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు బారులుదీరారు. స్వామిని పురవీధుల వెంట ఊరేగించారు. గంభీర్ పూర్‌లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజల్లో పాల్గొనగా అర్చకులు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. స్థానిక నాయకులు స్వామివారి చిత్రపటం అంద జేశారు. కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పూజలు నిర్వహించారు.

రాష్ట్ర రాజకీయ పరిణామాలతో బీఎస్పీని వీడుతున్నాం



మాట్లాడుతున్న పిట్టల భూమేష్

సిరిసిల్ల టౌన్, మార్చి 24 : రాష్ట్ర రాజకీయ పరిణామాలతో బీఎస్పీని వీడుతున్నామని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పిట్టల భూమేష్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహుజన మహనీయుల పోరాటాలను తెలుసుకొని రెండున్నర దశాబ్దాల పాటు బీఎస్పీలో కొనసాగమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల తరఫున బీఎస్పీ పోరాటాల్లో ముందున్నామన్నారు. జాతీయ రాజకీయాల్లో ప్రధాన మంత్రి స్థాయి ఉన్న మాయవతి నాయకత్వంపై అపార గౌరవం ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు బాధించడంతో బీఎస్పీని వీడాల్సి వస్తోందని అన్నారు. బీఎస్పీకి తనతోపాటు తన అనుచరులు రాజీనామా చేశారన్నారు. రాజన్న సిరిసిల్లలోని బహుజన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను రాజకీయంగా సంఘటితం చేయడానికి రాజకీయాలకు అతీతంగా ప్రత్యామ్నాయ పోరాటాలను నిర్మిస్తామన్నారు. అనంతరం బీఎస్పీ సిరిసిల్ల నియోజకవర్గం అధ్యక్షుడు లింగంపల్లి మధూకర్, ఎల్లారెడ్డిపేట మండల కో ఆర్డినేటర్ గునిగంటి చిరంజీవి, జిల్లా నాయకులు ఎడ్ల రాజ్‌కుమార్, జజ్జరి నర్సయ్య సామల వెంకన్న, మకుటం శ్రీనివాస్ బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పిట్టల భూమేష్‌తో రాజీనామాలను ప్రకటించారు. రాజీనామాల పత్రాలను బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ మంతాపురం బాలయ్య, అధ్యక్షుడు మంద ప్రభాకర్‌కు పంపించారు.

ఘనంగా కామదహనం

సిరిసిల్ల రూరల్, మార్చి 24 : సిరిసిల్ల పట్టణంలోని పెద్దబజార్, పాతబస్టాండ్, వెంకంపేట, శాంతినగర్, బీవైనగర్, లేబర్ అడ్డా, మార్కెట్ ఏరియా, సుభాష్‌నగర్‌లలో ఆదివారం రాత్రి కామదహన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయాల ఎదుట పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. యువతీ యువకులు, చిన్నారులు కోలాటలు ఆడారు. అనంతరం కామదహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం కామదహనం వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల కూడళ్లలో పిడకలను పేర్చి కామదహనం చేశారు. మహిళలు కామదహనం ప్రదేశాలకు చేరుకొని పూజలు చేశారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు బొప్పాపూర్, వెంకటాపూర్, బండలింగంపల్లి, అల్మాస్‌పూర్, తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి కామదహనం నిర్వహించారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, ఆలయాల ఎదుట పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. యువతీయువకులు, చిన్నారులు కోలాటలు ఆడారు. మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కేసీఆర్ ఆత్మగౌరవ సముదాయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంద నారాయణ కుటుంబానికి గొల్లపల్లికి చెందిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల మురళీమోహన్‌గౌడ్ ఆదివారం 50 కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. నాయకులు సల్మాన్, సతీష్ తదితరులు ఉన్నారు.

డాక్టర్ పూర్ణచందర్‌కు ఘన నివాళి

సిరిసిల్ల టౌన్, మార్చి 24: ప్రముఖ వైద్యుడు డాక్టర్ పూర్ణచందర్ వర్ధంతిని నిర్వహించారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం పాతబస్టాండ్ సమీపంలోని డాక్టర్ పూర్ణచందర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. వైద్యుడిగా సిరిసిల్ల ప్రాంతంలోని వివిధ గ్రామాలను దత్తత తీసుకొని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. పూర్ణచందర్ 2000 సంవత్సరంలో ఓ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో స్వచ్ఛంద సంస్థలు, సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండ్ సమీపంలో డాక్టర్ పూర్ణచందర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ నివాళులర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, శ్రీ సత్యసాయి సేవా మందిరం కన్వీనర్ అన్నల్‌దాస్, రాము, రవి, వనిత, ఆర్ఎంపీలు, పీఎంపీలు, ప్రముఖులు పాల్గొన్నారు.

2న భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం

సిరిసిల్ల రూరల్, మార్చి 24: సిరిసిల్ల పట్టణంలో ఏప్రిల్ 2వ తేదీన సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి రాజమల్లు, ఎగమంటి ఎల్లారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీవైనగర్ సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. కార్మికుల వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసినా ఆ బోర్డులో పొందుపర్చిన సంక్షేమ పథకాలు మాత్రం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. వెంటనే కార్మికుల పిల్లల వివాహాలకు సంబంధించిన బెనిఫిట్‌ను రూ.లక్షా 50 వేలకు పెంచాలని, సాధారణ మరణానికి రూ.3 లక్షలు, ప్రమాదాల్లో మరణించిన వారికి రూ.10 లక్షలు, 55 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికుడికి రూ.5 వేల పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. పిల్లలకు స్కాలర్‌షిప్‌లు,కార్మికులకు పనిముట్లు కొనుగోలు చేసేందుకు రూ.5 లక్షలు వడ్డీ లేకుండా రుణం ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలను అందించాలని, వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం పట్టణంలోని నెహ్రూనగర్ అర్ఎంపీ, పీఎంపీ భవనంలో ఏప్రిల్ 2న నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాపెల్లి రమేష్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

భీమారం, మార్చి 24: మండలంలోని గోవిందారం గ్రామంలో ఆదివారం వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అంతకుముందు అర్చకులు ఆది శ్రీనివాస్‌కు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్వాహ కులు స్వామివారి చిత్రపటాలను అందజేసి ఘనంగా స న్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వొ ద్దినేని హరిచరణ్ రావు, గోవిందారం ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమప్రభాకర్, పసునూరు తాజా మాజీ సర్పంచ్ ల చ్చా నాయక్, దేశాయిపేట మాజీ ఎంపీటీసీ ఇట్టెడి రాజ రెడ్డి, మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమే ష్ రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల శేఖర్, నర్సయ్య, ప్యాటు నారాయణ, పుల్లూరు దేవయ్య, లింగయ్య, పరంధాం, వెంకటేష్, గ్రామ వీడీసీ సభ్యులు నరేష్, రాజేష్, సురేష్, అశోక్ రావు, రాజు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.30 వేల ఆర్థిక సాయం

బోయినపల్లి, మార్చి 24: బోయినపల్లి మండలం అనంతపల్లికి చెందిన అలువల రాకేష్ ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందాగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.30 వేల రూపాయల ఆర్థిక సహాయంను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాలా శ్రీనివాస్, బాలాగోని శ్రీనివాస్, అక్కనపెల్లి ఉపేందర్, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య, జంగం అంజయ్య, బోయిని ఎల్లేష్, ఎండీ బాబు, నాగుల వంశీ గౌడ్, నిమ్మ వినోద్ రెడ్డి, ఎండీ హసెన్స్, పిట్టల మోహన్, అనుముల హరికృష్ణ, పెండ్లి నాగరాజు, గుడి శేఖర్ రెడ్డి, ఏనుగుల ప్రశాంత్, గంగిపెల్లి లచ్చయ్య, జాగిరి వెంకటేష్, అలువలా ధర్మయ్య నేరెళ్ల పద్మ, ల్యగల దేవయ్య గోపాల్, గుంటి జలందర్, శ్రీనివాస్, మహేందర్,పొత్తూరి మహేందర్, అంజయ్య, లాస్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎల్లారెడ్డిపేట, మార్చి 24: ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కంచర్ల బాలయ్య కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు ఆదివారం పరామర్శించారు. బాలయ్య కొడుకులు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంచర్ల రాజు, రజక సంఘం మండల అధ్యక్షుడు నర్సింలును ఓదార్చారు. సంఘం నాయకులు కమలాకర్, శ్రీనివాస్, కైలాష్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపెల్లికి చెందిన సుంక లింగయ్య మరణించగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ సర్పంచులు గోపు పర్శయ్య, కొమ్ము స్వప్న, దేవరాజు, మాజీ ఎంపీటీసీ లింగంపల్లి తిరుపతి, బండ రవి, మల్లేశం, సాయి, మల్లికార్జున్, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పార్టీలు



సిరిసిల్లలో మాట్లాడుతున్న రమేష్

సిరిసిల్ల రూరల్, మార్చి 24: రాజకీయ లబ్ధి కోసం బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతన్నల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని, వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని పరిష్కరించకుంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలను అడ్డుకుంటామని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ అన్నారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మూడు నెలల నుంచి నెలకొన్న సంక్షోభంతో పరిశ్రమలు మూతపడ్డాయని, వాటిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వంతోనే సమస్య తలెత్తిందని పేర్కొనడం సరికాదన్నారు. సంక్షోభానికి బీఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకటించడం సరికాదన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్‌పై కక్ష సాధింపు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా బతుకమ్మ చీరల తయారీని రద్దు చేస్తోందని, బకాయిలు ఇవ్వడం లేదని, విద్యుత సబ్సిడీ సైతం ఎత్తివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం, కార్మికులకు ఉపాధి గురించి పట్టించుకోకుండా ఇంటింటికి అయోధ్య రామమందిరం ఫొటోలను పంపించి రాముడి పేరు చెప్పుకొని ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని అన్నారు. వారివారి రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే మాట్లాడుతున్నారే తప్ప పరిశ్రమ సంక్షోభం నివారణ, కార్మికుల ఉపాధి కోసం అధికారంలో ఉన్న ప్రభుత్వంగానీ, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌గానీ, ఎంపీ బండి సంజయ్‌కుమార్‌గానీ ప్రభుత్వం దృష్టికి తీసుకపోయే ప్రయత్నాలు చేయడం లేదన్నారు. అధికారంలో ఉన్న నాయకులు సమస్య తీవ్రతను గుర్తించడం లేదని, 20 వేల కుటుంబాలు పనులు లేక రోడ్డున పడ్డాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పట్టించుకోవడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లకుండా దాట వేసే ధోరణిని కొనసాగిస్తున్నారన్నారు. అనేక సార్లు మంత్రులు, అధికారులతోపాటు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రాలు అందించినా చలనం లేదన్నారు. ఇప్పటికైనా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సంక్షోభం నివారణ కోసం వాటిపై ఆధారపడిన కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నాలు చేయకపోతే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీల ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, సిరిమల్లె సత్యం, ఎలిగేటి రాజశేఖర్, ఓగ్గు గణేష్, గుండేటి కనకయ్య, బింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, మార్చి 24: పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను సీఐటీయూ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 73 షెడ్యూల్ ఎంప్లాయ్‌మెంట్‌లో కనీస వేతనాల జీవోలను విడుదల చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తుందని కార్మికులు ఆశగా ఎదురు చూశారని, కానీ ఈ ప్రభుత్వం కూడా కార్మికులకు నిరాశనే మిగిల్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనవరిలో నోటిఫికేషన్ జారీ చేసిందని, అందులో కార్మికులకు కనీస వేతనం రూ.11 వేలకు పరిమితం చేస్తూ విడుదల చేసిందని అన్నారు. దీనిపైనా ఈనెల 31 వరకు కార్మికులు అభ్యంతరాలు తెలియజేయాలని కార్మిక శాఖ కోరిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలకు తగ్గకుండా నిర్ణయించాలని డిమాండ్ చేస్తుంటే రూ.11 వేలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామిక యజమానులకు లొంగి పనిచేస్తుందని అర్థమవుతోందన్నారు. డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా సూచనల ప్రకారం, సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌కు అనుగుణంగా కనీస వేతనాలను శాస్త్రీయంగా నిర్ణయించాలని కోరినా ప్రభుత్వాలు మాత్రం ఇష్టానుసారంగా యజమాన్యాలకు అనుకూలంగా వేతనాలు నిర్ణయిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, నాయకులు ఎలిగేటి రాజశేఖర్, అన్నల్‌దాస్ గణేష్, మిట్టపల్లి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆసాముల ధర్నా



ధర్నా చేస్తున్న ఆసాములు

సిరిసిల్ల టౌన్, మార్చి 24 : సమస్యలు పరిష్కరించాలని సిరిసిల్ల ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆసాములు ధర్నా చేపట్టారు. స్థానిక నేతన్న విగ్రహం నుంచి పట్టణ ప్రధాన రహదారుల గుండా ఆసాములు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకొని ధర్నా చేపట్టి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆసాముల సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆసాముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 22 రోజులుగా పట్టణంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నా ప్రభుత్వం, ఎమ్మెల్యే కేటీఆర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంతో ఆసాములు రోడ్డున పడ్డారని, దాదాపు 2500 కుటుంబాలు తిండి లేక పస్తులుండే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కేటీఆర్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో వారానికి రెండు రోజులు సిరిసిల్లలోనే ఉంటామన్నారని, తమ బాధలను చూసుకుంటానన్నారని అన్నారు. సిరిసిల్లలో యారన్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారని, ప్రభుత్వం నుంచి ఆర్డర్‌లు ఇప్పిస్తామన్నారని గుర్తు చేశారు. బకాయిలు ఇప్పిస్తామని పట్టించుకోవడం లేదన్నారు. 22 రోజులుగా పనులు లేక ఉపాధిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించాలని కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశామన్నారు. హోలీ పండుగను సంతోషంగా జరుపుకునే పరిస్థితులు లేక పోవడం దురదృష్టకరం అన్నారు. చెల్లెలు కష్టాలను చూడడం కాదని, ఇక్కడ 2500 మంది చెల్లెళ్ల కష్టాలను కూడా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆసాముల సమన్వయ కమిటీ నాయకులు చేరాల అశోక్, మండల రాజు, పరందాములు, రవీందర్, ఆసాములు పాల్గొన్నారు.